మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :118 | శుక్రవారం 28 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


# ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి..

## అసెంబ్లీలో కేటీఆర్ సెటైర్లు

మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది. మరి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రాష్ట్రం పేరు ఎక్కడా వినపడలేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం.తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. రాష్ట్రానికి ఎన్నోసార్లు కేంద్రం అన్యాయమే చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటి? మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. 2014 నుంచి కేంద్రంతో సఖ్యతతో ఉండి రాష్ట్రానికి నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేశాం. ట్యాక్స్ రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ.. రాష్ట్రానికి వచ్చేది తక్కువ.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది దానిపై భట్టి విక్రమార్క ఒక్క మాట అనలేదు. 8 ప్లస్ 8 16కావాలి...కానీ తెలంగాణలో గుండు సున్నా అయింది. భారత జాతిని సాధుతున్న రాష్ట్రంలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉంది. పురావస్తు శాఖలో చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఒక్కరూ మాట్లాడలేదు. ఒక్క విభజన హామీ నెరవేర్చలేదు.

2 లో

## 'తిట్టండి.. తిట్టండి.. ఇంకో రెండు గంటలు తిట్టండి'

అసెంబ్లీలో బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత ఎక్కువ మాట్లాడితే మాకు అంత మంచిది.. రేవంత్ రెడ్డి తిట్లే మాకు దీవెనలు.. రేవంత్ రెడ్డి తిట్ల వల్ల ఇంకో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. మహారాష్ట్రలో, హర్యానాలో, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ప్రచారాలు చేశాడు. మొన్న రాష్ట్రంలో జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారాలు చేశాడు. అద్భుతాలు సాధించాడు' అని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

2 లో

# నన్ను జైల్లో పెట్టి హింసించినా

## రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు: సీఎం రేవంత్



- జైల్లో 16 రోజులు గడిపినా, కక్ష సాధించలేదు
- రెండు సంవత్సరాలుగా ఎన్నికల హామీని అమలు చేయలేదు
- రాష్ట్ర అప్పు పెరిగింది, కానీ క్రమశిక్షణతో నిర్వహించాం
- రేవంత్ రెడ్డి తెలంగాణలో ఉచిత కరెంట్, రైతుల ప్రయోజనాల పై ప్రత్యేక వ్యాఖ్యలు
- పతనం దశలో పసుపు, వరి, రైతు పథకాలు - సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతిపక్షంపై తప్పు ఆరోపణలు చేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం తప్పు కాదు

ఎంపీగా ఉన్న నన్ను ఆరోజు చర్లపల్లి జైలుకు పంపారు. బిడ్డ పెండ్లి పత్రిక పెట్టుకునేందుకు కూడా పంపకపోతే.. సుప్రీం కోర్టు లాయర్ల ద్వారా కండీషన్ బెయిల్ తెచ్చుకున్నా. ఎన్ కన్వెన్షన్‌లో పెండ్లి పత్రిక రాసుకుని అక్కడి నుంచి నేరుగా చంచల్‌గూడా జైలుకే వెళ్లా. 16 రోజులు డిటెన్షన్ సెల్‌లో నన్ను నిర్బంధించారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపాను. దేవుడు అన్ని చూస్తాడు అని వేచిచూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు." అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

నేను కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే మీ కుటుంబంలో అందరూ జైలుకు వెళ్తారు. ఈ రోజు వరకు కూడా అక్రమ కేసులు పెట్టలేదు. పార్టీ ఆఫీసులో సొంత కూలీలతో పచ్చి బూతులు మాట్లాడించినా కక్ష సాధింపునకు పాల్పడలేదు. ఒక్కొక్కరి చెంపలు పగలగొట్టే శక్తి ఉన్నా సంయమనం పాటించాను. ముఖ్యమంత్రి విచక్షణాధికారాలు ఉపయోగిస్తే మీరు ఒక్కరైనా బయట ఉండేవారా..? కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తా అని ఎన్నికల హామీ ఇచ్చా.. ఆ హామీ కూడా ఇంకా నెరవేర్చలేదు." అని సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ అప్పులపై కాగ్ షాకింగ్ రిపోర్ట్




గత ఆర్థిక సంవత్సరం ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు అయిందని అదనంగా రూ. 1,11,477 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చివరి రోజున (గురువారం) 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫైనాన్స్ అకౌంట్స్, అప్రొప్రియేషన్ అకౌంట్స్ పై కాగ్ సమర్పించిన నివేదికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు.

2 లో

# భూములు అమ్మొద్దు...

## సీఎం రేవంత్‌కి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

- గతంలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు గుర్తు చేసిన కేంద్ర మంత్రి
- వెంటనే వేలం నిలిపి వేయాలని డిమాండ్
- ఆ భూమిలో చాలా జీవులు ఉన్నాయన్న కిషన్ రెడ్డి
- అడవిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపొద్దని వ్యాఖ్య



ఆర్థిక వనరుల సమీకరణ పేరిట రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(పి) లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ అంశంపై తాజాగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలని పేర్కొన్నారు. "మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు,

2 లో

2 లో



# ప్రకటనల పేరిట

## గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ : పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

- ఇతర రాష్ట్రాల్లో ప్రచారానికే రూ.564 కోట్లు ఖర్చు: మంత్రి పొంగులేటి
- సొంత పత్రికలు నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేకు టారిఫ్‌ల ద్వారా దోచిపెట్టిన్రు
- ఏప్రిల్ నుంచి భూ భారతి అమల్లోకి తెస్తామని వెల్లడి

## నేటిమాట

"నిజమైన నాయకుడు తన లక్ష్యం కోసం తను ఎంతగా బాధపడినా వెనుకడుగు వేయడు."



-సరోజినీ నాయుడు

# ఆలోపే పూర్తి చేస్తాం

## మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని కీలక ప్రకటన చేశారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని ప్రకటన చేశారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉందని అన్నారు. ఇందులో థర్డ్ ఫేజ్ దేవన్నపేట పంప్ హౌజ్?ను తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

2 లో

# అవయవదానం ఎంతో ఉపయోగకరం.. అభినందనలు: హరీష్‌రావు



అవయవదానం బిలుపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అవయవదానంపై పెట్టిన బిల్లు ఎంతో ఉపయోగకరమని.. అభినందనలు తెలుపుతున్నామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు వీరందరికీ ఎంతో ఊరట చెందే విషయం. ఈ బిల్లు ద్వారా గ్రాండ్ పేరెంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కు అవయవదానం చేసే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా స్వాప్ ద్వారా పరస్పరం అవయవ దానం చేసుకునే అవకాశం కలుగుతుంది. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

2 లో

## నన్ను జైల్లో పెట్టి హింసించినా.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే.. గత ప్రభుత్వం ఎన్నికల ముందు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఐదేళ్లు తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారులం వచ్చిన తర్వాత.. 25 లక్షల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ కింద రూ.20 వేల కోట్లు చెల్లించామని తెలిపారు. రైతుబంధు ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకుని తప్పించుకున్నారని.. ఆ డబ్బును తాను ముఖ్యమంత్రి అయ్యాక చెల్లించానని తెలిపారు. మొదటి విడతలో రూ.7625 కోట్ల రైతుబంధ చెల్లించానని తెలిపారు.

రైతు భరోసా పథకం కింద రూ.12 వేల కోట్లు చెల్లించామని రేవంత్ రెడ్డి చెప్పారు. పేద రైతులకు వరి వేస్తే ఉరే అని ప్రచారం చేసి.. వారు మాత్రం వరి పండించి రూ.4500కు అమ్ముకున్నారని ఆరోపించారు. కానీ.. తాము మాత్రం వరి వేయమని చెప్పి, బోనస్ కూడా ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఉచిత కరెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులు తాము పది నెలల్లో చేసి చూపించామన్నారు. తనను సీఎంగా చూసి కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని.. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం అకాల వర్షాలకు నష్టపరిహారం ఇవ్వలేదని, తాము నష్టపరిహారం చెల్లించామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుడు కష్టపడి పనిచేస్తున్నానని చెప్పొచ్చు కదా అని ఆయన అన్నారు. రాష్ట్రానికి నాలుగు రకాలుగా అప్పు చేసుకునే అవకాశం ఉంటుందని, మూడు రకాల అప్పులు కలిపి తెలంగాణ ఏర్పడే నాటికి రూ.90,160 కోట్ల అప్పు ఉండేదని తెలిపారు. 1 డిసెంబర్ 2023 నాటికి అప్పు రూ.6,69,257 కోట్లు అని రేవంత్ రెడ్డి వివరించారు.

## తెలంగాణ అప్పులపై కాగ్ షాకింగ్ రిపోర్ట్

మొదటి పేజీ తరువాయి

గత ఆర్థిక సంవత్సరం ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు అయిందని అదనంగా రూ. 1,11,477 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చివరి రోజున (గురువారం) 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫైనాన్స్ అకౌంట్స్, అప్రాప్రియేషన్ అకౌంట్స్ పై కాగ్ సమర్పించిన నివేదికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. 2023-24 ముగిసే వరకు తెలంగాణ రాష్ట్ర రుణాల మొత్తం 4,03,664 కోట్లు అని వివిధ కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ. 2 లక్షల 20 వేల కోట్లు అని ఈ నివేదిక స్పష్టం చేసింది. 2022-24 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.53,144 కోట్ల అప్పు తీసుకున్నదని 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ.49,618 కోట్ల అప్పులు తెచ్చినట్లు తెలిపింది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఫ్ఆర్ బీఎస్ పరిధి పెరిగినట్లు తెలిపిన కాగ్ స్పష్టం చేసింది. 2023-24 లో తెలంగాణ రెవెన్యూ సర్ ప్లస్ రూ.779 కోట్లుగా పేర్కొంది. 2023-24 బడ్జెట్ అంచనా రూ. 2,77, 690 కోట్లు కాగా చేసిన వ్యయం రూ. 2,19,307 కోట్లు అని బడ్జెట్ అంచనాల్లో 79 శాతం వ్యయం అయిందని కాగ్ నివేదిక పేర్కొంది. జీఎస్డీపీ వ్యయం అంచనా 15 శాతం వచ్చిందని స్పష్టం చేసింది. 2023-24 లో కేంద్రం నుంచి మొత్తం రూ. 9,934 కోట్లు గ్రాంట్లు వచ్చినట్లు తెలిపింది.

ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచే 61.83% రాబడి..

రాష్ట్రానికి వచ్చిన రెవెన్యూ రాబడుల్లో 45 శాతం వేతనాలు, వడ్డీ చెల్లింపులు, పింఛన్లకే ఖర్చు అయినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేసింది. రెవెన్యూ మిగులు రూ. 779 కోట్లు, రెవెన్యూ లోటు రూ.49,977 కోట్లు, జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 3.33 శాతం అని తెలిపింది. వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ ద్వారా రూ. 10,156 కోట్లు ప్రభుత్వం తీసుకున్నదని రూ. 35,425 కోట్లు ఓవర్ డ్రాఫ్ట్‌ను 145 రోజుల పాటు వాడుకుందని తెలిపింది. 2023-24 లో వడ్డీల చెల్లింపుల కోసం రూ 24,347 కోట్ల వ్యయం చేయగా, వేతనాలకు రూ. 26,981 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రుణాల మొత్తం 4,03,664 కోట్లు కాగా జీఎస్డీపీలో అప్పులు 27 శాతం అని వివరించింది. 2023-24 వరకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల మొత్తం రూ.2,20,607 కోట్లు, మూలధనం కింద చేసిన ఖర్చు రూ.43,918 కోట్లు అని తెలిపింది. ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.83 శాతం నిధులు వచ్చినట్లు వెల్లడించింది.

1 శాతం పెరిగిన ప్రభుత్వ నిధులు..

ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం 1,11,477 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధులు రూ.76,773 కోట్లు అని కాగ్ తెలిపింది. స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో 11 శాతం పెరుగుదల ఉందని వెల్లడించింది. 349 రోజుల పాటు 10,156 కోట్లు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ సదుపాయాన్ని ప్రభుత్వం వినియోగించుకున్నట్టు కాగ్ నివేదిక పేర్కొన్నది.

## హైకోర్టుకు చేరిన టెన్త్ పేపర్ లీక్ ఇష్యూ.. ధర్మాసనం సంచలన ఆదేశాలు



రాజకీయ రంగు పులుముకున్న నల్లగొండ జిల్లా నకిరేకల్ పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారం ఎట్టకేలకు తెలంగాణ హైకోర్టు కు చేరింది. ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజీకి సహకరించిందంటూ విద్యార్థిని ఝాన్సీలక్ష్మి ని అధికారులు డిబార్ చేశారు. అయితే, మొత్తం వ్యవహారంలో తన తప్పేమీ లేదని, పరీక్షకు అనుమతించాలని ఝాన్సీలక్ష్మి అధికారులను వేడుకుంది. ఎవరో ఆకతాయిలు వచ్చి కిటికీ దగ్గర ఎగ్జామ్ రాస్తున్న తనను బెదిరించి ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసుకుని వెళ్లారని వాపోయింది.

ఫోటోలు తీసిన వ్యక్తులు ఎవరో కూడా తనకు తెలియదని బాధితురాలు మీడియా ముందు కన్నీళ్లు పెట్టింది. ఈ క్రమంలోనే విద్యార్థిని ఝాన్సీలక్ష్మి ఇవాళ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయించింది. తనపై డిబార్‌ను ఎత్తివేసి.. వెంటనే పరీక్ష రాసేందుకు అనుమతించాలని పిటిషన్ దాఖలు చేసింది. అదేవిధంగా విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రటరీ, నల్గొండ డీఈవో ఎంఈవో , నకిరేకల్ ఎగ్జామ్ సెంటర్ సూపరింటెండెంట్‌లను పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చింది. ఈ మేరకు ఝాన్సీలక్ష్మి పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది.

## 'తిట్టండి.. తిట్టండి.. ఇంకో రెండు గంటలు తిట్టండి'

అసెంబ్లీలో బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత ఎక్కువ మాట్లాడితే మాకు అంత మంచిది.. రేవంత్ రెడ్డి తిట్లే మాకు దీవెనలు.. రేవంత్ రెడ్డి తిట్ల వల్ల ఇంకో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. మహారాష్ట్రలో, హర్యానాలో, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ప్రచారాలు చేశాడు. మొన్న రాష్ట్రంలో జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారాలు చేశాడు. అద్భుతాలు సాధించాడు' అని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

బీఆర్ఎస్ పార్టీని, తమను ఎంత తిట్టాలనుకున్నా.. ఈ ఐదేళ్లే అని.. అందుకే ఇంకో రెండు గంటలు తిట్టినా తమకే ఫరక్ పడదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలపై నిలదీసే హక్కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఉందని కేటీఆర్ తెలిపారు. అంతకుముందు రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లిన అంశంపై కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏమైనా స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకు పోయిండా..? ఏం చేసి పోయిండు ఆయన జైలుకు..? సానుభూతి ఎందుకు..? ఉద్యమ సమయంలో తాము కూడా జైలుకు వెళ్లామని కేటీఆర్ తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి మీద డ్రోన్ ఎగరేసి.. భార్య, బిడ్డల్ని ఫొటోలు తీస్తుంటే ఊరుకోవాలా? అని మండిపడ్డారు.

## భూములు అమ్మొద్దు.. సీఎం రేవంత్‌కి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాలన్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ, చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది" అని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలను గుర్తు చేశారు

"నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్యభరితమైన జీవజాతులు, మష్రూమ్ రాక్ తో సహా సహజసిద్ధంగా ఏర్పడి ఎంతో ఆకర్షణీయంగా ఉండే రాళ్ళ అమరికలెన్నో ఉన్నాయని అనేకమంది ప్రముఖులు తెలియజేస్తున్నారు. ఈ భూమిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే, భూమిలో నీటివనరులు తగ్గిపోయి, ఆయా జీవజాతులకు నష్టం జరిగి, పర్యావరణానికి, నగరానికి పెద్దఎత్తున ముప్పు చేకూరే అవకాశం ఉంది. పర్యావరణానికి మీరు చేయబోయే ఈ నష్టం తిరిగి పూడ్చలేనిది. హైటెక్ సిటీ, బంజారాహిల్స్ వలే కాంక్రీట్ అడవిగా మారనివ్వొద్దు. పచ్చదనం కాపాడటం మన బాధ్యత." అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాను రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆ 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని సూచించారు.

## ప్రకటనల పేరిట గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ : పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రకటనల పేరిట కొల్లగొట్టిందని, సొంత పత్రికలు, మీడియాకు ధారాదత్తం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. గడిచిన పదేండ్లలో ప్రకటనల కోసం బీఆర్ఎస్ సొంత మీడియా 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే', 'టీ న్యూస్'కు ఎంత దోచిపెట్టారన్న దానిపై సమాచార శాఖ మంత్రిగా బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ చేశారు. బుధవారం శాసనసభలో సమాచార పౌరసంబంధాల శాఖ పద్దులపై పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో రూ.564.40 కోట్లను ఇతర రాష్ట్రాల్లో సొంత ప్రచారానికి వాడుకున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం 16 నెలల కాలంలో రాష్ట్రంలో మాత్రమే ప్రకటనలకు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.

భారీగా ప్రజాధనం దుర్వినియోగం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనల పేరిట చేసిన ప్రజాధనం దుర్వినియోగాన్ని మంత్రి పొంగులేటి వివరించారు. 2014లో 'నమస్తే తెలంగాణ' పత్రికకు కాలమ్ సెంటీమీటర్‌కు రూ.875 గా ఉండేదని, తర్వాత 2016లో అది రూ. 1150కు చేరిందని, 2019లో రూ.1500కు పెంచేశారని తెలిపారు. ఇదే సమయంలో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన ఈనాడు పత్రిక టారిఫ్ రూ. 1500 గా ఉందన్నారు. దీనిని బట్టి గత ప్రభుత్వం సొంత పత్రికకు ఏవిధంగా దోచిపెట్టిందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఈనాడుకు, నమస్తే తెలంగాణకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు.

ఇక 'తెలంగాణ టుడే' అనే వారి సొంత ఆంగ్ల పత్రికకు 2017లో కాలమ్ సెంటీ మీటర్ రూ.వెయ్యి ఉండగా, కేవలం రెండేండ్ల వ్యవధిలో 2019లో ఈ రేటును రూ.2 వేలకు పెంచారని తెలిపారు. ఇదే సమయంలో టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక టారిఫ్ రూ.వెయ్యి మాత్రమేనని మంత్రి వివరించారు. ఇక్కడ కూడా ఎంత దోపిడీ జరిగిందో గమనించాలని అన్నారు. ఇక టీవీ ప్రకటనల విషయానికి వస్తే 'టీ న్యూస్'చానల్ కు సెకన్‌కు రూ.3 వేల రేటు నిర్ణయించారని, అదే ఈటీవీకి రూ.2,500, ఎన్టీవీకి రూ.3 వేలుగా ఉందన్నారు. ఈ రేట్లను గమనిస్తే ప్రజల సొమ్మును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దుర్వినియోగం చేసిందో అర్థమవుతుందని చెప్పారు.

ఏప్రిల్‌లో భూ భారతి : రాష్ట్రంలో గత పదేండ్లలో ధరణి పోర్టల్ తో ప్రజలు పడుతున్న కష్టాలకు శాశ్వత విముక్తి కల్పించేలా భూ భారతి చట్టాన్ని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

నాలుగు గోడల మధ్య నలుగురు : తీసుకున్న చట్టం ఫలితంగా అనేక మంది ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని హామీ ఇచ్చామని, ఈ మేరకు భూభారతి చట్టాన్ని ఏప్రిల్ నుంచి అమల్లోకి తీసుకురాబోతున్నామని తెలిపారు.

గ్రామాల్లో రెవెన్యూ సేవలు :ధరణి సమస్యలను పరిష్కరించేందుకు మండల స్థాయిలో తహసీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను పరిష్కరించే అధికారాన్ని అప్పగించామని మంత్రి పొంగులేటి తెలిపారు. 2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకు 6 లక్షల అప్లికేషన్లు రాగా.. 5 లక్షల కు పైగా పరిష్కరించినట్లు చెప్పారు. భూభారతిచట్టం ద్వారా రిజిస్ట్రేషన్ టైంలోనే సర్వే మ్యాప్ డ్యాక్యుమెంట్‌లో పెట్టాలని నిర్ణయించామన్నారు.

## ఆలోపే పూర్తి చేస్తాం.. మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని కీలక ప్రకటన చేశారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని ప్రకటన చేశారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉందని అన్నారు. ఇందులో థర్డ్ ఫేజ్ దేవన్నపేట పంప్ హౌజ్?ను తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని చెప్పారు. 15 రోజుల్లో మరొక మోటార్?ను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన పుణ్యమా? అని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా అందరి సంక్షేమ కోసం పనిచేస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్ట్ పనులు మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేయబోతున్నామని.. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు.

## 'ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి'.. అసెంబ్లీలో కేటీఆర్ సెటైర్లు

మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది. మరి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రాష్ట్రం పేరు ఎక్కడా వినపడలేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం.తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. రాష్ట్రానికి ఎన్నోసార్లు కేంద్రం అన్యాయమే చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటి? మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. 2014 నుంచి కేంద్రంతో సఖ్యతతో ఉండి రాష్ట్రానికి నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేశాం. ట్యాక్స్ రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ.. రాష్ట్రానికి వచ్చేది తక్కువ.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది దానిపై భట్టి విక్రమార్క ఒక్క మాట అనలేదు. 8 ప్లస్ 8 16కావాలి...కానీ తెలంగాణలో గుండు సున్నా అయింది. భారత జాతిని సాధుతున్న రాష్ట్రంలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉంది. పురావస్తు శాఖలో చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఒక్కరూ మాట్లాడలేదు. ఒక్క విభజన హామీ నెరవేర్చలేదు.

తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు...ఒకరేమో సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయమంత్రి. హైదరాబాద్ మెట్రో, అదిలాబాద్ వెనుకబడిన ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ధర్మంతో కూడిన రాజకీయాలు చేయాలి తప్ప.. రాజకీయాల్లోకి ధర్మాన్ని లాగొద్దు. దేశం కోసం ధర్మం కోసం అనే వాళ్ళు వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, భద్రాచలం ఆలయాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మహాకుంభ మేళాకు కేంద్రం 2100 వంద కోట్లు ఇచ్చింది.

వన్ ట్రిలియన్ ఎకానమీ 2030 వరకు ఎలా సాధిస్తారో చెప్పాలి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కొటేషన్స్‌కు మాత్రమే పరిమితం అయ్యాయి. గత బడ్జెట్‌లో ఇండ్ల లెక్కలు 6లక్షలు అన్నారు.. ఈ సారి 5లక్షలు అంటున్నారు. కేంద్రంతో సఖ్యత అంటున్నారు..మరి ఏం సాధించారో చెప్పాలి. మా ప్రభుత్వం పోగానే ల్యాండ్ క్యూజర్లు కొన్నారని విమర్శలు చేశారు. అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసిన కార్లను ఇప్పుడు సీఎం,మంత్రులు వినియోగిస్తున్నారని' అన్నారు.

తొలి సంతకం నేనే చేస్తా.. అవయవదానానికి ముందుకొచ్చిన కేటీఆర్

అసెంబ్లీ సాక్షిగా అవయవదానానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకొచ్చారు. అవయవదానం బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా సభలో తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మనం లక్షలాది మంది ప్రజలకు ప్రతినిధులం. మనం అందరికీ ఆదర్శంగా నిలవాలి" అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. మన నియోజకవర్గాల్లో కూడా అవయవదానం అంశంలో చైతన్యం తీసుకురావాలన్న కేటీఆర్.. ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించాలని కోరారు.

ఈ మేరకు ఆలోచన ఉన్న సభ్యులు ముందుకు వస్తే శాసన సభ ప్రాంగణంలోనే సంతకాల సేకరణ చేపడదామని స్పీకర్‌కు కేటీఆర్ సూచించారు. అందరి కంటే ముందు తానే సంతకం చేస్తానని సభలో కేటీఆర్ ప్రకటించారు. అవయవ దానం అనేది గొప్ప మానవీయ చర్య. ఇది మరింత మందికి జీవితాన్ని ప్రసాదిస్తుందని కేటీఆర్ అన్నారు.

## అసెంబ్లీలో మల్లారెడ్డి మసాలా.. స్పీకర్‌కు షాక్ ఇచ్చిన కామెడీ పంచ్..!

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన హాస్యశైలితో నవ్వులు పూయించారు. పంచ్ డైలాగులతో సామాజిక మాధ్యమాల్లో తరచూ ట్రెండింగ్‌లో ఉండే మల్లారెడ్డి, తాజాగా అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ ఆసక్తి రేకెత్తించాయి. ఈరోజు శాసనసభలో మాట్లాడుతూ, "నేను రెండు ముఖ్యమైన విషయాలు చెప్పాలనుకుంటున్నాను. ఒకటి ప్రభుత్వానికి రూ. 1100 కోట్లు లాభం వచ్చే అంశం, రెండోవది మా మేడ్చల్ నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, కౌన్సిలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి" అని మల్లారెడ్డి అన్నారు. ఇది విన్న అసెంబ్లీ సభ్యులు ఒక్కసారిగా నవ్వారు. స్పీకర్ హస్తక్షేపం చేసి, "రెండు వద్దు, ఒక్కదానికే అనుమతి" అని సూచించారు.

దీంతో మల్లారెడ్డి తన నియోజకవర్గ పరిస్థితిని వివరించడం ప్రారంభించారు. "మా మేడ్చల్ నియోజకవర్గానికి దిష్టి తగిలింది. 61 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం అయ్యాయి. పదేళ్ల రిజర్వేషన్ల విధానం తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఐదేళ్లలోనే అన్ని రద్దు చేసింది. దయచేసి ఇదే రిజర్వేషన్ కొనసాగించాలి. మమ్మల్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయొద్దు" అంటూ ప్రభుత్వాన్ని కోరారు.

## అవయవదానం ఎంతో ఉపయోగకరం.. అభినందనలు: హరీష్‌రావు

అవయవదానం బిలుపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అవయవదానంపై పెట్టిన బిల్లు ఎంతో ఉపయోగకరమని.. అభినందనలు తెలుపుతున్నామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు వీరందరికీ ఎంతో ఊరట చెందే విషయం. ఈ బిల్లు ద్వారా గ్రాండ్ పేరెంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కు అవయవదానం చేసే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా స్వాప్ ద్వారా పరస్పరం అవయవ దానం చేసుకునే అవకాశం కలుగుతుంది. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

ఇప్పటివరకు బ్రెయిన్ డెడ్ అయిన విషయాన్ని న్యూరో ఫిజీషియన్లు మాత్రమే నిర్ధారించే వారు. ఈ బిల్లు ద్వారా డాక్టర్లందరూ నిర్ధారణ చేసే అవకాశం కల్పించారు. దీంతో త్వరగా నిర్ధారణ చేసి, అవయవ దానం చేసే అవకాశం కలుగుతుంది. జీవన్ దాన్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 189 అవయవ మార్పిడులు మాత్రమే జరిగితే. బీఆర్ఎస్ పాలనలో 2014లో 233, 2015లో 364, 2016లో 563, 2017లో 573, 2018లో 469, 2019లో 257, 2020లో 616, 2021లో 716, 2022లో 729, 2023లో 725 అవయవ మార్పిడులను జరిపాం. దేశంలో అత్యధిక అవయవదానాలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను నిలిపాం.

తెలంగాణ రాష్ట్రం అనేక అవార్డులు కూడా పొందింది. ఒకపుడు అవయవదానానికి అమెరికా, లండన్ వెళ్లాల్సి వచ్చేది. బీఆర్ఎస్ హయాంలో నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ప్రభుత్వాసుపత్రుల్లో 609 అవయవమార్పిడి చికిత్సలు జరిగాయి. అవయవమార్పిడి ఖరీదైన చికిత్స, పేదోళ్లు చేసుకోలేరు అనుకుంటారు, కానీ, కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ కింద 577 అవయవమార్పిడిలు చేశాం. 20 లక్షల ఖర్చయ్యేవి నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో చేశాం. సంవత్సరం పాటు మందులు కూడా ఇచ్చాం. కుటుంబీకులు త్వరగా నిర్ణయం తీసుకుంటే ఎక్కువ మందికి మేలు జరుగుతుంది" అని హరీష్‌రావు వివరించారు.

# రాజీవ్ యువ వికాసం

## పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూర్ 27మార్చ్ ( కాంతి న్యూస్)తెలంగాణ యువత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించారని ఎన్ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ..6 వేల కోట్లతో ప్రారంభించి రాష్ట్రంలోని అర్హులైన యువకులకు 50 వేల నుండి 4లక్షల ఆర్థిక సాయం చేస్తుందన్నారు.ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారని వివరించారు. ఈ పథకాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ వస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధి పొందనున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్. మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష్లి నాయకులు నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అరెస్ట్ ను

## తీవ్రంగా ఖండించిన మోత్కూరు మండలం కమిటీ.

### ఇంటి స్థలం కోసం పోరాడితే లాఠీచార్జీ, అరెస్టులా?



మోత్కూర్ 27మార్చ్ (క్రాంతి న్యూస్)ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్‌పల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 189, 203లో 577 మంది పేదలకు ఇంటి స్థలాల పట్టాలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంజూరయ్యాయని సిపిఎం మండల కమిటీ పేర్కొంది. అయితే, ఈ భూములను రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యం కబ్జా చేసి, పేదలకు మరోచోట భూములను కేటాయిస్తామని చెప్పి మోసం చేశారని మండల కమిటీ ఆరోపించింది. సంవత్సరాలుగా వేచి చూసిన పేదలు తమకు కేటాయించిన భూముల్లోకి వెళ్లేందుకు యత్నించగా, పోలీసులు లాఠీచార్జీ చేసి, అరెస్టులు జరపడం అన్యాయమని సిపిఎం మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు. పేదల భూములను పేదలకే ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తున్న సిపిఎం నేతల అరెస్టును ఖండిస్తున్నామని వారు స్పష్టం చేశారు. పేదల హక్కుల కోసం పోరాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యలను అరెస్ట్ చేయడం అన్యాయమని, మండల కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యంతో చర్చించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసింది.

# సర్పంచుల ముందస్తు అరెస్టులు

## ప్రజాస్వామ్యానికి విరుద్ధం



మోత్కూర్ 27మార్చ్ (క్రాంతి న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు చేసిన సర్పంచులను ఎలాంటి అధికారిక పిలుపు లేకుండానే ముందస్తు అరెస్టు చేయడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ చర్యపై సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా, పైగా వారిని అరెస్టు చేయడం దారుణమాన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య, అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12,769 మంది సర్పంచులు అభివృద్ధి పనులకు చేసిన ఖర్చుకు బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, అయితే, మరోవైపు ప్రైవేట్ కాంట్రాక్టర్ల బిల్లులుగా రూ. 40,000 కోట్లను చెల్లించిన ప్రభుత్వం, గ్రామ అభివృద్ధికి పని చేసిన సర్పంచుల బిల్లులు మాత్రం ఆపేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర నిధుల కోసం వారానికోసారి ఢిల్లీకి వెళ్తున్న సీఎం, సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, గాంధీ కలలు కనిన గ్రామ స్వరాజ్యం ఇదేనా? రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడం ముమ్మాటికీ తగదు అని రాంపాక నాగయ్య మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా ఈ వ్యవహారంపై స్పందిస్తూ, అభివృద్ధి చేసిన సర్పంచులకు తగిన గౌరవం కల్పించాల్సిన ప్రభుత్వం, వారికి అవమానం చేయడం దురదృష్టకరం అని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, అరెస్టు చేసిన సర్పంచులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బొమ్మగాని ధర్మబిక్షం 14వర్ధంతి

### జీవిత కాలాన్నే ప్రజలకు అంకితం చేసిన బొమ్మగాని - సిపిఐ



మోత్కూర్ 27మార్చ్ (క్రాంతి న్యూస్) అడ్డగూడూరు మండల కేంద్రంలో ధర్మబిక్షం 14వ వర్ధంతి అడ్డగూడూరు సిపిఐ పార్టీ మండల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ జిల్లా సమితి సభ్యులు రేఖల శ్రీనివాస్ , ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం సాయిధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించి. నైజాం నవాబు ని తరిమికొట్టిన గొప్ప మహానుభావుడు తన జీవితకాలమంతా నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసిన గొప్ప ప్రజా నాయకుడని అన్నారు

2011 మార్చి 26న ధర్మ బిక్షం గారు మరణించారని 14సంవత్సరాలు గడిచినా కూడా వారు కళ్ళ ముందు ఉన్నట్టే ఉందని, ఇంకా 400 సంవత్సరాలైనా గౌడజాతి ధర్మబిక్షం గారిని, వారి చేసిన త్యాగాన్ని, వారి గౌడులకు చేసిన సేవలను, చేసిన చట్టాలను మర్చిపోదని వారు అన్నారు..1957 లో గీతపనివారల సంఘం ఏర్పాటు చేసి గీతపనివారల సమస్యలపై అలుపులేని పోరాటాలు చేసారని, 50ఏండ్లకే ఫించను, ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమిని తాటిచెట్లపెంపకానికి ఇవ్వాలనే చట్టాన్ని, ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కి పడిపోతె వికలాంగులైనా, చనిపోయినా ఎక్స గ్రేషియో ఇవ్వాలని ఆరోజుల్లోనే ప్రభుత్వాలతో కొట్లాడి సాధించారని తెలియజేసారు...వారు కొట్లాడి తెచ్చిన చట్టాలలో ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమి పూర్తిగా అమలు కాలేదని, కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేసి ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమిని తాటిచెట్ల,ఈతచెట్ల వనం పెంపకానికి ఇవ్వాలని, కాలయాపన చేసే మెడికల్ బోర్డును ఎత్తివేయాలని,మోటారు వెహికల్స్ ప్రతీ గీతవృత్తి దారులకు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మాజీ మండల అధ్యక్షులు యాదగిరి విద్యార్థి నాయకులు వంశీ కుమార్ శివరాజ్ తరుణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం

## నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ మరియు (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం అనే పథకానికి వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు tgobmmsnow.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000/లు, మరియు పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000/-లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ దృవీకరణ పత్రములు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి వచ్చేనెల 5వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్ కు 100% సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్ కు 90 శాతం సబ్సిడీ, 10% బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్ కు 80% సబ్సిడీ 20% బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్ కు 70% సబ్సిడీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు.కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# సింగరేణి చరిత్రలోనే 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఏకైక ఉపరితల ప్రాజెక్టు జే.వి.ఆర్. ఓసి -2

- ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్
- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు



భద్రాద్రి కొత్తగూడెం ,27 మార్చి (క్రాంతిన్యూస్ ) :కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ కు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా 05 రోజులు మిగిలి ఉండగానే తేదీ:26.03.2025 నాటికి సాధించడం జరిగింది.

ఇది సింగరేణి చరిత్రలోనే 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఏకైక ఉపరితల ప్రాజెక్టుగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మాట్లాడుతూ గత మూడు ఆర్థిక సంవత్సరాలలో వరుసగా జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ కు నిర్దేశిస్తున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అనగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 100 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 110.68 లక్షల టన్నులు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులను సాధించి తనకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను తానే అధిగమిస్తూ సరికొత్త రికార్డులను నెలకొల్పుతూ రికార్డ్ స్థాయిలో రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేస్తుందన్నారు. ఈ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ దిశ నిర్దేశాలతో మరియు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలల్లో కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని జిఎం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో పాలకుర్తి ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నా మనాలి ఠాకూర్



రామగుండం,27 మార్చి (క్రాంతిన్యూస్ ) :పాలకుర్తి గ్రామాన్ని సందర్శించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం, ఉపాధి హామీ కూలీలతో జరిగిన సమావేశంలో, మనాలి ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ, ఎస్సీ బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన ప్రత్యేక చర్యలను వారికి తెలియజేస్తూ , దేశంలోనే ఇతర రాష్ట్రాలు చేయని విధంగా బీసీ వర్గాలకు రిజర్వేషన్ పెంపు ద్వారా 42 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని గొప్ప కార్యంగా అభివర్ణించారు .కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ధైర్యంగా తీసుకున్న నిర్ణయాలు బీసీ, ఎస్సీ వర్గాలకు అనూహ్యంగా లాభాలను అందిస్తున్నాయి. ఉద్యోగాలు, రాజకీయాల్లో ఈ వర్గాల ప్రాధాన్యత పెరగడం దేశవ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలుస్తుంది," అని మనాలి ఠాకూర్ అన్నారు . అనంతరం రైతు కూలీలకి మిఠాయిలు పంపిణీ చేసి మజ్జిగ అంద చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వృక్షశాస్త్రంలో పోరిక రమేష్ కు డాక్టరేట్



ములుగు జిల్లా ప్రతినిధి,27 మార్చి (క్రాంతిన్యూస్ ) :ములుగు జిల్లా ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక రమేష్ . జుమ్మిలాల్ , బుల్లిబాయి దంపతుల కుమారుడు. గిరిజన బంజారా కుటుంబానికి చెందినవారు,వీరిది వ్యవసాయ ఆధారిత కుటుంబం. 100 సంవత్సరాల చరిత్ర కల్గిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించడానికి అనేక సవాళ్లను అధిగమించి వెనుకబడిన జిల్లాలోని మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి. ఆయన అంకితభావం, పట్టుదల ఆయనను ఈ ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించాడు. నల్లమల అడవిలో కనిపించే అరుదైన స్థానిక ఔషధ మొక్క అయిన ఆర్గిరియా క్యూనియాటా యొక్క మధుమేహ నిరోధక లక్షణాలపై ఆయన పరిశోధన దృష్టి సారించింది."స్టడీస్ ఆన్ ఫైటోకెమికల్ ప్రొఫైలింగ్ అండ్ దేర్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ ఆర్గిరియా క్యూనియాటా (విల్డ్) కెర్ గాల్" అనే పరిశోధన అంశం పై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోరిక రమేష్ కు వృక్షశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీని ప్రదానం చేసింది. ఆయన పరిశోధన హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్ర విభాగంలో మాలిక్యులర్ జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ లాబొరేటరీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగింది.

రమేష్ కు డాక్టరేట్ రావడంపై ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రం విభాగంకు చెందిన ప్రొఫెసర్స్, ఉస్మానియాలో పలువురు ఉద్యోగులు, తోటి పరిశోదకులు అభినందించారు. తన సొంత గ్రామంలో కూడా పలువురు రమేష్ కు ప్రశంశించారు . కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఏపీ ప్రజలకు వాతావరణశాఖ హెచ్చరిక..

**-ఏకంగా 42 డిగ్రీలు,**

**-ఈ జిల్లాల్లో ప్రజలు జాగ్రత్త**



ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత మరింత పెరిగింది.. అటు వేడిగాలులు జనాల్ని వణికిస్తున్నాయి. ఇవాళ (28-03-25) శ్రీకాకుళం జిల్లా -14, విజయనగరం జిల్లా-22, పార్వతీపురం మన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-9, అనకాపల్లి జిల్లా-9, కాకినాడ జిల్లా-7, తూర్పుగోదావరి జిల్లా-8, ఏలూరు జిల్లా-5, ఎన్టీఆర్ జిల్లా -3 మండలాల్లో తీవ్రవడగాలులు (89) ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు ఎండల విషయంలో అప్రమత్తంగా ఉండాలని.. బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.


ఇవాళ వేడిగాలులు వీచే మండలాల విషయానికి వస్తే.. పల్నాడు జిల్లాలో 26 మండలాలు, ఏలూరు జిల్లా 22, గుంటూరు జిల్లా 17, కృష్ణా జిల్లాలో 17, ప్రకాశం జిల్లాలో 14, శ్రీకాకుళం జిల్లాలో 14, కాకినాడ జిల్లాలో 13, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 12, ఎన్టీఆర్ జిల్లా 12, తూర్పుగోదావరి జిల్లాలో 11, పశ్చిమగోదావరి జిల్లాల్లో 11, అనకాపల్లి జిల్లా 9, బాపట్ల జిల్లా 9, అల్లూరి సీతారామరాజు జిల్లా 6, విజయనగరం జిల్లాలో 5, విశాఖపట్నం జిల్లాలో 4, పార్వతీపురం మన్యం జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 2, నెల్లూరు జిల్లాలోని ఒక మండలంలో వేడిగాలుల ప్రభావం ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

రాష్ట్రవ్యాప్తంగా గురువారం 105 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ప్రకాశం జిల్లా నందనమారెళ్లలో 42.4 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 42.2, కడప జిల్లా ఒంటిమిట్టలో 42.1, కర్నూలులో 41.7, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో 41.4, తిరుపతి జిల్లా రేణిగుంటలో 41.3, చిత్తూరు జిల్లా కొత్తపల్లి, నంద్యాల జిల్లా రుద్రవరంలలో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 91 మండలాల్లో వేడిగాల్పు వీచాయి. ఎండలు, వేడిగాలుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# గుంటూరు మహిళ అవయవదానం..

**గుండె తరలింపునకు ప్రత్యేక విమానం..**

**సొంత ఖర్చుతో ఏర్పాటు చేయించిన లోకేష్**



ఓ మహిళ అవయవదానం.. ఓ నిండు ప్రాణం నిలబెట్టనుంది. దానికి ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ కూడా తోడైంది. చెరుకూరి సుష్మ అనే మహిళ గుంటూరు రమేష్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యింది. ఆస్పత్రి వైద్యులు ఆమె కుటుంబసభ్యులకు అవయవదానంపై అవహాన కల్పించారు. దీంతో ఆమె కుటుంబసభ్యులు అవయవదానం చేయడానికి అంగీకరించారు. దీంతో ఆసుపత్రి వైద్యులు మంత్రి నారా లోకేష్‌ను సంప్రదించారు. అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఆస్పత్రి వైద్యుల అభ్యర్థనకు మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు.

బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ గుండెను తరలించేందుకు తన సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించారు. గుండెను తరలించేందుకు వీలుగా సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం ఏర్పాటు చేయించారు నారా లోకేష్. అలాగే బ్రెయిన్ డెడ్ అయిన మహిళ గుండెను తిరుపతిలోని ఆస్పత్రికి చేరే వరకూ గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నారా లోకేష్ ఆదేశాలతో గుంటూరు నుంచి తిరుపతికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి.. గుండెను తరలించారు. గుంటూరు నుంచి తొలుత గన్నవరం విమానాశ్రయానికి తరలించిన అధికారులు.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి గుండెను తరలించారు. రేణిగుంట నుంచి గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి తిరుపతి ఆస్పత్రికి తరలించారు. ప్రత్యేక చొరవ తీసుకున్న నారా లోకేష్‌కు ఆస్పత్రి వర్గాలు ధన్యవాదాలు తెలియజేశాయి.

మరోవైపు తన భార్య అకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడినట్లు బ్రెయిన్ డెడ్ అయిన మహిళ భర్త శ్రీనివాస్ తెలిపారు. వెంటనే రమేష్ ఆస్పత్రికి తీసుకొచ్చామని.. వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఆమె కోమాలోకి వెళ్లారని అన్నారు. ఆ తర్వాత బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు చెప్పారని.. అవయవదానం గురించి వివరించారన్నారు. ఆస్పత్రి యాజమాన్యం, మంత్రి నారా లోకేష్ సహకారంతో తిరుపతిలో ఉన్న వారికి గుండె అందించడం బాధలోనూ సంతోషాన్ని ఇస్తోందని అభిప్రాయపడ్డారు. నారా లోకేష్ చొరవను నెటిజనం కొనియాడుతున్నారు. సకాలంలో స్పందించారని ప్రశంసిస్తున్నారు.

# రాజీనామా చేస్తా..

**టీడీపీ ఎమ్మెల్యే సంచలన ప్రకటన..**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరోసారి వార్తల్లోకి ఎక్కారు. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన కొలికపూడి శ్రీనివాసరావుకు 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది. తొలి విడత సీట్ల ప్రకటనలోనే తిరువూరు నుంచి కొలికపూడి శ్రీనివాస్‌ను నిలబెడుతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తిరువూరు నుంచి కొలికపూడి శ్రీనివాసరావు విజయం సాధించారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కొలికపూడి చుట్టూ ఏదో ఒక వివాదం ముసురుకుంటూనే ఉంది. తాజాగా మరోసారి వార్తల్లో నిలిచారు కొలికపూడి. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటించడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

టీడీపీ నేత రమేష్ రెడ్డి మీద టీడీపీ అధిష్ఠానం చర్యలు తీసుకోకపోతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హెచ్చరించారు. రమేష్ రెడ్డి మీద లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఓ గిరిజన మహిళతో ఆయన అసభ్యకరంగా మాట్లాడారంటూ సోషల్ మీడియాలో ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలంటూ గిరిజన మహిళలు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పందించారు. రమేష్ రెడ్డి వ్యవహారాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లానని ఆయన చెప్పారు. పార్టీ అధిష్టానానికి తెలియజేసి పది రోజులైందన్న కొలికపూడి శ్రీనివాసరావు.. 48 గంటల్లోగా రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయలేకపోతే ఎమ్మెల్యేగా తానెందుకని.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు.

మరోవైపు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మొదటి నుంచి తన దూకుడుతో వివాదాస్పదమవుతున్నారు. ఎమ్మెల్యే కాగానే తక్షణ న్యాయం పేరుతో వైసీపీ నేత ఇళ్లు కూలగొట్టడం కూడా అప్పట్లో వార్తల్లో నిలిచింది. తరుచుగా వివాదాల్లో నిలుస్తూ ఉండటంతో టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల ఆయనను పిలిపించి మాట్లాడారు. క్రమశిక్షణా కమిటీకి కూడా ఆయన వివరణ ఇవ్వాల్సి వచ్చింది. తాజాగా ఇప్పుడు మరోసారి కొలికపూడి రాజీనామా వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.



## అనుమానమే పెనుభూతమౌతోందా..

**కోస్తా జిల్లాలలో పెరుగుతున్న ఘటనలు.. దేనికి సంకేతం?**

ఆంధ్రప్రదేశ్‌లో క్షుద్రపూజల పేరుతో దాడులు కొనసాగుతున్నాయి. ఓ వైపు మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ కూడా క్షుద్రపూజలు చేస్తున్నారనే అనుమానంతో అక్కడక్కడా దాడులు జరుగుతూనే ఉన్నాయి. 2018 నుంచి 2022 మధ్య దాదాపు 30 మంది ఈ దురాచారానికి బలయ్యారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక వెల్లడించింది. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఓ గిరిజన వ్యక్తిని క్షుద్రపూజలు చేస్తున్నాడనే అనుమానంతో దారుణంగా హత్య చేశారు.

మార్చి21న అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోయ మండలంలో ఉన్న డుంబ్రిగుడ గ్రామంలో ఇలాంటి ఘటన ఒకటి జరిగింది.. డొమ్రు అనే 58 ఏళ్ల గిరిజన వ్యక్తిని క్షుద్రపూజలు చేస్తున్నాడనే అనుమానంతో తోటి గిరిజనులు కొట్టి, సజీవ దహనం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి సాంకేతికతలతో ప్రపంచం పరుగులు పెడుతున్న ఈ రోజుల్లో కూడా కొన్ని ప్రాంతాల్లో మూఢనమ్మకాలు ప్రాణాలను బలిగొంటున్నాయి.ఇలాంటి ఘటనలు ఎక్కువగా గిరిజన , గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయి.రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఐదుగురు నుంచి ఎనిమిది మంది వరకూ ఇలా క్షుద్రపూజల అనుమానంతో ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఇంకా చాలా ఘటనలు వెలుగులోకి రావడం లేదని సామాజిక కార్యకర్తలు, పోలీసులు చెప్తున్నారు. కొన్ని సినిమాలు కూడా ప్రజలు క్షుద్రపూజలను నమ్మేలా ప్రోత్సహిస్తున్నాయని చెప్తున్నారు. అలాగే కొన్ని సందర్భాలు కూడా వారిని క్షుద్రపూజలను నమ్మేలా చేస్తున్నాయని వారు చెప్తున్నారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఎవరైనా అనారోగ్యం పాలైనా, లేదా వారి కుటుంబ సభ్యులకు ఏదైనా జరిగినప్పుడు, ఏదో అతీంద్రియ శక్తి తమపై దాడి చేసిందని నమ్ముతారని సామాజిక కార్యకర్తలు చెప్తున్నారు. ఈ క్రమంలోనే తమ కుటుంబ సభ్యుల అనారోగ్యానికి లేదా మరణానికి కారణమని తమ ప్రాంతంలోని కొంతమందిని మంత్రగత్తెలు లేదా క్షుద్ర మాంత్రికులుగా ముద్ర వేసి వారిని లక్ష్యంగా చేసుకుంటారని వివరిస్తున్నారు. అయితే తమను గ్రామం నుంచి వెలివేస్తారనే భయంతోనో, లేదా తమ కుటుంబాలపై దాడి చేస్తారేమోననే అనుమానంతో బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రారని సామాజిక కార్యకర్తలు చెప్తున్నారు.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం, క్షుద్రపూజలు చేస్తున్నారనే అనుమానంతో ఆంధ్రప్రదేశ్‌లో 2018లో తొమ్మిది హత్యలు, 2019లో రెండు హత్యలు, 2020లో నాలుగు హత్యలు, 2021లో ఆరు హత్యలు, 2022లో ఎనిమిది హత్యలు జరిగాయి. దేశంలో ఈ రకంగా జరుగుతున్న హత్యల్లో 70 శాతం మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ , ఒడిశాలో జరుగుతున్నట్లు నివేదికలు చెప్తున్నాయి. అయితే ఈ మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, క్షుద్రపూజల పేరుతో హత్యలు జరుగుతున్నాయని పోలీసులు చెప్తున్నారు. ఏపీ విషయానికి వస్తే క్షుద్రపూజల అనుమానం కారణంగా జరిగిన హత్యల్లో 70 శాతం ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల్లోనే నమోదైనట్లు నివేదికలు చెప్తున్నాయి.



# అమ్మబాబోయ్ పెద్ద స్కెచ్చే..

**కానీ ఇదేం కక్కుర్తి..?**



ప్రతీ కుక్కకూ ఓ రోజు వస్తుందని మన పెద్దోళ్లు ఓ సామెత చెప్పారు.. దానర్థం ప్రతీ ఒక్కరికి ఓ రోజు వస్తుందని.. ఆ రోజు వారనుకున్నవన్నీ జరిగిపోతాయని.. అలాగని వచ్చే ప్రతీరోజు మనదే అనుకుంటే ఎలా.. అలా అనుకునే ఇద్దరు మహిళలు బుక్కైపోయారు. చివరకు చిక్కుల్లో పడ్డారు. ఇప్పుడు ఊచలు లెక్కపెట్టే పరిస్థితికి వచ్చారు. విశాఖపట్నంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నం ద్వారకానగర్‌లోని ఓ నగల దుకాణానికి బుధవారం ఉదయం ఇద్దరు మహిళలు వచ్చారు. తమ దగ్గర వెండి ఉందని.. ఈ వెండికి బదులుగా బంగారం తీసుకుంటామన్నారు. మూడు కిలోల వెండి ఇస్తామని.. ఆ రేటుకు వచ్చే బంగారాన్ని తమకు ఇవ్వాలని నగల షాపు సిబ్బందికి చెప్పారు. అలాగే తమ వద్ద ఉన్న వెండిని కూడా వారికి చూపించారు.

అయితే ఇద్దరు మహిళలపై నగలషాపు వారికి ఎందుకో అనుమానం కలిగింది. దీంతో వారి వద్ద ఉన్న వెండి ఆభరణాలు తీసుకుని పరిశీలించారు. ఈ పరిశీలనలో అవి నిజమైన వెండి కాదని.. నకిలీ వెండి అని తేలింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు నగల షాపు నిర్వాహకులు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు మహిళలను స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీసుల విచారణలో దిమ్మతిరిగే కొత్త నిజం వెలుగులోకి వచ్చింది. ఈ ఇద్దరు మహిళలను బిహార్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. అయితే రెండేళ్ల కిందట 2023లోనూ ఈ నగల దుకాణంలో ఇలా నకిలీ వెండి ఇచ్చి బంగారం కాజేసిన ఘటన జరిగింది. అప్పట్లో దీనిపై కేసు నమోదైంది.

ఈ నేపథ్యంలో ఆ కేసు వివరాలు ఏమైనా ఉపయోగపడతాయేమోననే కారణంతో పోలీసులు ఆ కేసు వివరాలు తెప్పించారు. అప్పటి సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. తీరా చూస్తే పోలీసులే షాక్ తిన్నారు. ఈ ఇద్దరు మహిళలే 2023లోనూ ఈ రకంగా మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. 2023లో ఈ ఇద్దరు మహిళలు కలిసి.. ఇదే దుకాణంలో, ఇదే తరహాలో 7 గ్రాముల బంగారాన్ని కొట్టేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇక పోలీసుల దర్యాప్తులో మహిళల ఆధార్‌కార్డులు సైతం నకిలీవిగా తేలింది. వీరితో పాటు మరో ఇద్దరికి ఈ మోసాల్లో భాగస్వామ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా ఓ ముఠాగా ఏర్పడి మోసాలు చేస్తున్నారని.. ఆ తర్వాత సొంతూర్లకు వెళ్లిపోతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# చంద్రబాబు పోలవరం పర్యటనలో ఇంట్రెస్టింగ్ సీన్..

# కాళ్లపై పడిన వైసీపీ మాజీ నేత



ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో ముఖాముఖి నిర్వహించారు. అయితే చంద్రబాబు పోలవరం పర్యటనలో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. వైసీపీ మాజీ నేత ఒకరు చంద్రబాబు కాళ్లపై పడ్డారు. ఈ ఘటన ఆసక్తిగా మారింది. వివరాల్లోకి వెళ్తే ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే పోలవరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జయమంగళ వెంకటరమణ కలిశారు. చంద్రబాబు నాయుడు కాళ్ళపై పడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు.ఈ నేపథ్యంలో జయమంగళ వెంకటరమణ త్వరలోనే తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరతారంటూ ప్రచారం జరుగుతోంది. జయమంగళ వెంకట రమణ గతేడాది వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే శాసనమండలి ఛైర్మన్ వద్ద జయమంగళ వెంకటరమణ రాజీనామా పెండింగ్‌లో ఉంది.జయమంగళ వెంకటరమణ రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీతోనే ప్రారంభమైంది. 1999లో తెలుగుదేశం పార్టీ ద్వారా ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున కృష్ణా జిల్లా కైకలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు.2019 నుంచి జయమంగళ వెంకట రమణ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేస్తూ వచ్చారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల ముందు 2023 ఫిబ్రవరి 17న జయమంగళ వెంకట రమణ వైసీపీలో చేరారు. 2023 మార్చిలో శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో ఎంఎల్ఎ కోటా నుంచి వైసీపీ తరుపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే.. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమిపాలైంది.అనంతరం జరిగిన పరిణామాల్లో 2024 నవంబర్ 23న జయమంగళ వెంకట రమణ వైసీపీకి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఆయన మళ్లీ చంద్రబాబు నాయుడుని కలవడం, టీడీపీలో చేరడానికి సంకేతంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జయమంగళ వెంకటరమణ త్వరలోనే తెలుగుదేశం పార్టీలోకి తిరిగి వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

మన క్రాంతి KR TV



## మంత్రులను, ఎమ్మెల్యేలను ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు....

హొసన్ పర్తి ,27 మార్చి(క్రాంతిన్యూస్ ):దేవాదుల పంపు హౌస్ మోటార్స్ ను ప్రారంభించే కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ నీటిపారుదల అండ్ పౌర సరఫరాల శాఖల మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మరియు గృహ నిర్మాణాల శాఖల అండ్ ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గారిని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, మామిడాల యశస్విని రెడ్డి గార్లను పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు....

# చెత్త విభజనపై అవగాహన



హుస్నాబాద్ ,27 మార్చి(క్రాంతిన్యూస్ ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సిడిఎంఏ కార్యాలయం నుండి కంపోస్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్ హేమలత మున్సిపల్ అధికారులకు, వార్డ్ ఆఫీసర్లకు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ కి చెత్త విభజనపై అవగాహన సదస్సు నిర్వహించి, డిఆర్సిసి మరియు కంపోస్ట్ షెడ్లను పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కంపోస్టు డెవలప్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ పట్టణంలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి, 100% తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్దనే వేరు అయ్యే విధంగా 4 టీములుగా ఏర్పడి వంద రోజుల్లో పూర్తి చేయాలని, సేంద్రియ ఎరువు తయారు చేసే విధానంపై అధికారులకు మరియు పారిశుద్ధ్య సిబ్బందికి సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ టీ మల్లికార్జున్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లమ్ , మేనేజర్ సంపత్ , ఆర్ ఐ కనకయ్య ,పర్యావరణ అధికారి రవికుమార్ ,సిఓ రాజు, బసిల్ ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్,వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## బీఎస్పీ పట్టణ అధ్యక్షులుగా గొర్ల సాంబరాజు



హుస్నాబాద్,27 మార్చి(క్రాంతిన్యూస్ ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ బహుజన సమాజ పార్టీ పట్టణ అధ్యక్షులుగా గొర్ల సాంబరాజు,ఉపాధ్యక్షులుగా కాశ బోయిన మహేందర్ లను నియమించడం జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు నుండి తక్షణమే అమలులోనికి వస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న మాట్లాడుతూ వచ్చే కౌన్సిలర్ ఎన్నికలలో ఎక్కువ సీట్లలో గెలిచే విధంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, సీనియర్ నాయకులు మారెపల్లి సుధాకర్, బోయిని బాబు, హనుమంతు, పార్టీ మహిళా నాయకురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో పాలిసెట్ ఫ్రీ కోచింగ్ - ఏబీవీపీ




హుస్నాబాద్,27 మార్చి(క్రాంతిన్యూస్ ):పేద మధ్యతరగతి విద్యార్థుల నైపుణ్య విద్య కోసం పాలిసెట్ ఫ్రీ కోచింగ్ నిర్వహిస్తున్నామని ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య తెలిపారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీవీ రామన్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు.అనంతరం ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు, పేద మధ్యతరగతి విద్యార్థుల కోసం న్యాయ పోరాటాలు చేసే సామాన్య విద్యార్థి సంఘం మాత్రమే కాదు అని, విద్యార్థులలో దేశభక్తి జాతీయ భావాలను పెంపొందించే దిశగా ముందుకు వెళ్తున్న దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా సమాజం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.అందులో భాగంగానే హుస్నాబాద్ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులలో నైపుణ్య విద్య కోసం పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాసే విద్యార్థులకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫ్రీ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ పాలీసెట్ ఎంట్రన్స్ ఫ్రీ కోచింగ్ తరగతులు స్థానిక నవభారత్ హై స్కూల్ లో నిర్వహించబోతున్నం అని, తరగతులు ఏప్రిల్ 15 తేదీన ప్రారంభమవుతాయని అన్నారు కావున ఈ యొక్క అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్, నగర ఉపాధ్యక్షులు రాజేష్, రాజు, నగర సంయుక్త కార్యదర్శులు రాహుల్, చరణ్, నగర ఎస్ఎఫ్డి కన్వీనర్ సంతోష్,జూనియర్ కళాశాల కార్యదర్శి అంజి, శివ మనోజ్ పాల్గొన్నారు.


# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి....



చిట్యాల ,27 మార్చి(క్రాంతిన్యూస్ ):జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగగ్రామంలోని బండి మొగిలయ్య మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం బండి మొగిలయ్య మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించివారి కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరంగాంధీనగర్ గ్రామంలో బొట్ల కొమురయ్య మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మృతుల కుటుంబాలను పరామర్శించిన గూట్ల తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మాజీ జెడ్పిటిసి కాత్రేవుల సాయిలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల రవి గ్రామ శాఖ అధ్యక్షుడు బొట్ల రాజు భయగాని జనార్ధన్ యువజన కాంగ్రెస్ నాయకుడు అందుగుల రాజు జడలుపేట మాజీ సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి తడక కుమార్ మూల రమేష్ బండి రాజు నల్ల రాజిరెడ్డి శ్రీనివాస్ భద్రయ్య శంకర్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సేవలాల్ జగదాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5111/- లు శ్రీ గురు పీఠం గుడి నిర్మాణానికై విరాళం

### కమిటీ అధ్యక్షులు మాలోతు బాలునాయక్


Indian Bank

TRANSACTION RECEIPT

Report Informations


| | |
|---|---|
| Status | Transfer Completed Successfully |
| Reference Number | 552968359 |
| From | SRI SEVALAL JAGADAMBA ALAYA COMMITTEE \| Current \| XXXXXXXX06 |
| To | SREE GURU PEETHAM CHARITABLE TRUST \| XXXXXXXX26 |
| Transferred Amount | INR 5,111.00 |
| Transfer Type | Within Bank |
| Purpose | Fund Transfer |
| Transaction Date and Time | 27 Mar 2025 3:34 PM |

శివంపేట్,27 మార్చి(క్రాంతిన్యూస్ ): మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సాయిబాబా దత్తాత్రేయుడి గుడి నిర్మాణానికి తమ వంతు సహాయంగా శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ శంకర్ తండా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్, ఉపాధ్యక్షులు జైల్ సింగ్, ప్రధాన కార్యదర్శి దశరథ్ కోశాధికారి బానోత్ విట్టల్ సహాధికారి పాతులోత్ రవి సహకారంతో 5111/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ శ్రీ సేవాలాల్ జగదంబ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# ఆకస్మితి తనిఖీలు నిర్వహించిన కమిషనర్ నాగమణి




మేడ్చల్ జిల్లా, ధమ్మాయిగూడ,27 మార్చి(క్రాంతిన్యూస్ ):దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని సంతోష్ దాబా మరియు భిర్యాని కబాబ్ హోటల్స్ ను మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడము జరిగింది . తనిఖీ నిర్వహిస్తుండగా పాడైపోయిన కుళ్ళిన ఆహారం , వంట సరుకులు, కుళ్లిన కూరగాయలు, కుళ్లిన మాంసం, లేబుల్ లేని వస్తువులు, గోదుమ పిండి, మైదా వంటి వాటిల్లో పురుగులు, అపరిశుభ్రంగా ఉండే వంట గదులను గుర్తించారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి, సంతోష్ దాబాకు రూ.4000/- జరిమానా మరియు భిర్యాని కబాబ్ హోటల్ నీటిగా లేని కారణం చేత రూ.1000/- జరిమానా విధించారు.




# కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి పిలుపు మేరకు శివాలయం పునర్నిర్మాణానికి ముందుకు వస్తున్న దాతలు...!

**భారీ మొత్తంలో విరాళాలు ఇస్తున్న గ్రామ ప్రజలు...**

**రూ.1, 00,166 రూపాయల విరాళం అందజేసిన కాల్వ రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి బ్రదర్స్....**

చిట్యాల,27 మార్చి(క్రాంతిన్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామం తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి నేతృత్వంలో అనతి కాలంలోనే అభివృద్ధి చెందింది. ఈ క్రమంలో గ్రామంలో పురాతనమైన శివాలయం శిథిలావస్థకు చేరడంతో తాజా మాజీ సర్పంచ్ సాయిసుధ భర్త రత్నాకర్ రెడ్డి గ్రామస్తులనంతా ఏకం చేసి..నూతన శివాలయ పునర్నిర్మాణ కమిటీని వేశారు. ఆయన పిలుపు మేరకు గ్రామ ప్రజలంతా ఏకమై శివాలయ పునర్నిర్మాణానికి అత్యధిక మొత్తంలో విరాళాలను ఇవ్వడం గమనార్హం. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కాల్వ సుగుణమ్మ కుమారులు కాల్వ రమేష్ రెడ్డి, కాల్వ సురేష్ రెడ్డి బ్రదర్స్ శివాలయ పునర్నిర్మాణానికి రూ.1,00,116 రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోత్కూరి నరేష్, ప్రధాన కార్యదర్శి సర్వ శరత్ కుమార్, కోశాధికారి మందల రాఘవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పణవేణి రవి, బొమ్మ శంకర్ గౌడ్, అనగాని రాజయ్య, మోత్కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, కసిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, చెక్క నర్సయ్యలు అభినందించగా..ఆలయ అర్చకులు రఘునందన్ శర్మ కాల్వ సుగుణమ్మ కుమారులకు ధన కానుక, వస్తు, వాహన ప్రాప్తిరస్తు కలగాలని, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో ఉండేలా అనుగ్రహం కల్పించాలని ఆ దేవదేవున్ని ఆకాంక్షించినట్లు రఘునందన్ శర్మ తెలిపారు.



# బార్లీ నీళ్లు తాగితే శరీరానికి చలువ చేయడమే కాదు..



హెల్త్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) :బార్లీ నీటిలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తాగడం మంచిది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా, బార్లీ నీరు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఆరోగ్యానికి మంచిది. బార్లీ నీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఇది శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి వ్యాధుల నుండి రక్షిస్తుంది. తరచుగా వచ్చే అనారోగ్యాలను నివారించడానికి ప్రతిరోజూ ఈ నీటిని తాగడం మంచిది. బార్లీ నీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే, ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల తక్కువ సమయంలోనే కడుపు నింపుతుంది. ఇది ఎక్కువగా తినకుండానే సులభంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

బార్లీ నీరు ఆరోగ్యకరమైన బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. గర్భిణీ స్త్రీలు బార్లీ నీళ్లు తాగడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. బార్లీ నీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు గర్భంలో శిశువు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. ఇది శిశువు అభివృద్ధికి సహాయపడటమే కాకుండా, తల్లికి శక్తిని కూడా అందిస్తుంది. గర్భిణీ స్త్రీలు తరచుగా మూత్రవిసర్జన సమస్యలను ఎదుర్కొంటారు. అటువంటి సందర్భంలో బార్లీ నీరు ఈ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బార్లీ నీరు తాగడం వల్ల స్త్రీలకు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. ఇది ముఖ్యంగా ప్రసవం తర్వాత లేదా వయసు పెరిగే కొద్దీ మూత్ర సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఈ నీరు శరీరంలో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది.

బార్లీ నీళ్లు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలోని పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని వెంటనే అందిస్తాయి. ఈ నీరు కడుపు సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. బార్లీ నీరు ఆరోగ్యానికి మంచిదే, కానీ దానిని మితంగా తాగాలి. ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు సంభవించవచ్చు. అందుకే వైద్యుల సూచనల మేరకు మితంగా వాడటం అవసరం.


# కిడ్నీలు ఆరోగ్యానికి ఎంత వాటర్ తాగాలో తెలుసా..?

హెల్త్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా అవసరం. నీరు తగినంతగా తాగడం వల్ల కేవలం శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. నీరు త్రాగడం వల్ల శరీరంలో ఉన్న మలినాలు బయటకు వెళ్లి శరీరంలోని అవయవాలు సరిగా పనిచేస్తాయి. ముఖ్యంగా వేసవిలో పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల నీరు త్రాగడం మరింత అవసరం. సరైన హైడ్రేషన్ లేకపోతే మూత్రపిండాలకు మేలు జరగదు. దీని వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం ఎక్కువ చెమట ద్వారా ద్రవాలను కోల్పోతుంది. ఈ సమయంలో ఎక్కువ నీరు త్రాగడం ద్వారా శరీరంలోని ద్రవాల సమతుల్యతను నిలుపుకోవచ్చు. నీరు తగినంతగా తాగడం మూత్రపిండాలకు అవసరం. ఎందుకంటే అవి శరీరంలోని అదనపు ద్రవాలను బయటకు పంపడం, విషపదార్థాలను తొలగించడం వంటి కీలక విధులను నిర్వహిస్తాయి. అందువల్ల వేసవిలో ఎక్కువగా నీరు తాగడం శరీరానికి అవసరమైన బలం అందిస్తుంది.

మూత్రపిండాలు శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇవి రక్తంలో ఉన్న మలినాలను తొలగించడం, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడటం, రక్తపోటు నియంత్రణ వంటి పనులు చేస్తాయి. కానీ ఈ ప్రక్రియలన్నీ సజావుగా సాగేందుకు తగినంత నీరు అవసరం. రోజుకు తగినంత నీరు త్రాగకపోతే, మూత్రపిండాలు ఒత్తిడికి లోనవుతాయి. ఈ ఒత్తిడితో వాటి పని క్రమంగా తగ్గి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతి రోజు తగినన్ని నీరు తాగడం అత్యవసరం.

మూత్రపిండాలు శరీరంలో ఫిల్టర్ సిస్టమ్ లా పని చేస్తాయి. నీరు తగినంతగా తీసుకోకపోతే



రక్తంలో ఉన్న వ్యర్థాలు మూత్రపిండాల్లో పేరుకుపోతాయి. దీనివల్ల అవి ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. ఇది రాళ్లకు దారితీస్తుంది. ఈ రాళ్లు కొన్ని సందర్భాల్లో పెద్ద సమస్యలకు కారణం కావచ్చు అని ముంబైలోని యూరాలజిస్ట్ డాక్టర్ అంటున్నారు. వేసవిలో నీరు త్రాగడం కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం.

ప్రతిరోజు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగాలి. అంటే సుమారు రెండు లీటర్ల వరకు. అయితే వేసవిలో శరీరం ఎక్కువగా చెమటతో నీటిని కోల్పోతుంది. ఆ సమయంలో ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఎక్కువ ద్రవాలు తీసుకోవడం చాలా ముఖ్యం. సాధారణ నీరు, రసం, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవాలను పుష్కలంగా త్రాగడం వల్ల శరీరానికి కావలసిన నీటి అవసరం తీరుతుంది. అందువల్ల వేసవిలో శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే రోజంతా ద్రవాలు తాగడం చాలా అవసరం అంటున్నారు వైద్య నిపుణులు

# ఇలాంటి లక్షణాలు కనిపిస్తే లివర్ షెడ్డుకే..

## గుండెకు కూడా డేంజరేనట

హెల్త్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) :ఈ రోజుల్లో తప్పుడు ఆహారపు అలవాట్లు, చెడు జీవనశైలి కారణంగా ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) సమస్య వేగంగా పెరుగుతోంది. కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమైనప్పుడు ఈ వ్యాధి వస్తుంది. ప్రారంభంలో, ఇది పెద్దగా లక్షణాలను చూపించదు.. కానీ సకాలంలో నియంత్రించకపోతే అది గుండె జబ్బులకు కారణమవుతుంది. కొవ్వు కాలేయం రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుందని, దీనివల్ల గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫ్యాటీ లివర్ సమస్యను ముందుగానే గుర్తించడం ద్వారా.. సరైన ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలితో నియంత్రించవచ్చని పేర్కొంటున్నారు. ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో ఉంటే దానిని నయం చేయడం సులభమమని.. అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



కొవ్వు కాలేయం - గుండె జబ్బులు:

కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు, అది వాపుకు కారణమవుతుంది.. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (LDL) ను పెంచుతుంది.. మంచి కొలెస్ట్రాల్ (HDL) ను తగ్గిస్తుంది. దీనివల్ల గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. రక్తపోటు-మధుమేహం వంటి సమస్యలు కూడా ఫ్యాటీ లివర్ వల్ల సంభవించవచ్చు.. ఇది గుండెను మరింత బలహీనపరుస్తుంది. ఫ్యాటీ లివర్ ప్రభావం గుండె సంబంధిత వ్యాధులను ప్రేరేపిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

ఎవరికి ఎక్కువ ప్రమాదం..

ముఖ్యంగా ఊబకాయంతో బాధపడేవారికి, కొంతమందికి ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దయాబెటిస్ పేషెంట్లు, ఎక్కువగా మద్యం సేవించే వ్యక్తులు, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయని వారిలో ఫ్యాటీ లివర్ అభివృద్ధి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు వెంటనే మీ జీవనశైలిని మార్చుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

ఇలాంటి లక్షణాలను అశ్రద్ధ చేయకండి..

ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) లక్షణాలు చాలా నెమ్మదిగా కనిపిస్తాయి.. కానీ మీరు ఈ సంకేతాలను చూసినట్లయితే అప్రమత్తంగా ఉండండి. కడుపులో కుడివైపున తేలికపాటి నొప్పి లేదా భారంగా అనిపించడం, ఎప్పుడూ నీరసంగా ఉండటం.. బలహీనంగా అనిపించడం, ఆకలి లేకపోవడం లేదా ఆహారం జీర్ణం కావడంలో ఇబ్బంది, వేగంగా బరువు పెరగడం లేదా తగ్గడం వంటివి ఫ్యాటీ లివర్ సమస్య కావచ్చు. మీకు ఈ లక్షణాలలో ఏవైనా అనిపిస్తే, దానిని తేలికగా తీసుకోకండి.. వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందండి..

కాలేయం - గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం ఎలా?

మీ కాలేయం - గుండె రెండూ ఆరోగ్యంగా ఉండాలని మీరు కోరుకుంటే.. మీరు జీవనశైలిలో.. దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవాలి.

మీ ఆహారాన్ని మార్చుకోండి - జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు, ఎక్కువ తీపి పదార్థాలు తినడం మానుకోండి. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తినండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి- ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక, యోగా లేదా తేలికపాటి వ్యాయామం చేయండి.

మద్యం, సిగరెట్లు మానుకోండి- మద్యం, ధూమపానం కాలేయాన్ని దెబ్బతీస్తాయి.. వాటిని పూర్తిగా మానేయండి.

మీ బరువును అదుపులో ఉంచుకోండి- ఊబకాయం కాలేయానికి మాత్రమే కాకుండా గుండెకు కూడా ప్రమాదకరం.. కాబట్టి ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి.


తగినంత నిద్రను పొందండి- తక్కువ నిద్ర శరీరంలో హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుంది.. ఇది కాలేయం, గుండె రెండింటిపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

# మామిడి అల్లం గురించి తెలుసా? అది తింటే ఏమవుతుంది?

హెల్త్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : మామిడి అల్లంను ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీనిలోని ఔషధ విలువలు పలు అనారోగ్య సమస్యలను పారదోలుతుంది. అవేంటో తెలుసుకుందాము.జీర్ణ సమస్యలకు చికిత్స చేసేందుకు మామిడి అల్లం ఎక్కువగా ఉపయోగిస్తారు.ఆయుర్వేదంలో దీనిని ఉపయోగించడం ద్వారా శ్వాస సమస్యలను తగ్గిస్తారు.మొటిమలు, దురద వంటి చర్మ సమస్యలకు మామిడి అల్లం ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది.మామిడి అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు వున్నందువల్ల ఆర్థరైటిస్ వల్ల వచ్చే కీళ్లవాపు నుంచి ఉపశమనం పొందవచ్చు.



మామిడి అల్లం లోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ సామర్థ్యాల వల్ల దీన్ని చుండ్రు నివారణకు ఉపయోగిస్తారు.ఆకలి పెరిగేందుకు మామిడిఅల్లం జోడించిన ఆహారాన్ని తింటుంటే ఫలితం వుంటుంది.మామిడి అల్లం, నువ్వుల నూనెతో మర్దన చేస్తుంటే నొప్పులు తగ్గుతాయి.



# క్రీడలు





## పూరన్, మార్ష్ విధ్వంసం..
## సన్‌రైజర్స్‌ను చిత్తు చేసిన లక్నో

స్పోర్ట్స్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : ఐపీఎల్-2025లో లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో లక్నో ఘన విజయం సాధించింది. 191 పరుగుల భారీ లక్ష్యాన్ని లక్నో కేవలం 16.1 ఓవర్లలో ఊదిపడేసింది. లక్నో బ్యాటర్లలో నికోలస్ పూరన్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్.. 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.



అతడితో పాటు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన మిచెల్ మార్ష్ సైతం తన బ్యాట్‌కు పనిచెప్పాడు. 31 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52 పరుగులు చేశాడు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో కమ్మిన్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జంపా, హర్షల్ పటేల్, షమీ తలా వికెట్ సాధించారు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

నాలుగేసిన శార్థూల్..

ఇక టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. లక్నో బౌలర్లు అద్భుతంగా రాణించారు. లక్నో పేసర్ శార్థూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో చెలరేగాడు. అతడితో పాటు ప్రిన్స్ యాదవ్, దిగ్వేష్, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్ తలా వికెట్ సాధించారు. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్(47) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. అనికేత్ వర్మ(36), నితీశ్ కుమార్ రెడ్డి(32),క్లాసెన్(26) రాణించారు.

## నిన్న సెంచరీ.. కట్ చేస్తే!
## నేడు తొలి బంతికే ఔట్



స్పోర్ట్స్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : ఐపీఎల్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన ఇషాన్ కిషన్.. రెండో మ్యాచ్‌లో మాత్రం తీవ్ర నిరాశపరిచాడు. ఈ మెగా టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో కిషన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు.

క్రీజులోకి వచ్చిన తొలి బంతికే కిషన్ ఔటయ్యాడు. ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్ వేసిన శార్థూల్ ఠాకూర్ బౌలింగ్‌లో తొలి బంతికి అభిషేక్ శర్మ ఔట్ కాగా.. రెండో బంతికి కిషన్ పెవిలియన్‌కు చేరాడు. ఆ ఓవర్‌లో శార్థూల్ రెండో బంతిని కిషన్‌కు లెగ్ సైడ్ డెలివరీగా సంధించాడు.

ఆ బంతిని ఇషాన్ లెగ్ సైడ్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ బంతి మాత్రం బ్యాట్ ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి వెళ్లింది. దీంతో కిషన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఇక మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కాగా ఐపీఎల్-2025 మెగా వేలంలో కిషన్‌ను రూ.11 కోట్లకు ఎస్ఆర్‌హెచ్ కొనుగోలు చేసింది.

## ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్..
## కెప్టెన్సీపై బీసీసీఐ కీలక నిర్ణయం..! ఛాన్స్ అతనికేనట?



స్పోర్ట్స్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : భారత జట్టు త్వరలో ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్నది. ఈ సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మనే సారథ్యం వహించనున్నట్లు సమాచారం. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం పాలైంది. ఆసిస్ పర్యటనలో ఐదు టెస్ట్‌కు రోహిత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. జూన్ 20 నుంచి ఆగస్టు 4 వరకు జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు కెప్టెన్సీ బాధ్యతలను హిట్‌మ్యాన్‌కు అప్పగించాలని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ శర్మ ఫామ్ లేమితో ఇబ్బందిపడ్డాడు.

ఆ తర్వాత రోహిత్ శర్మతో పాటు పలువురు సీనియర్ ప్లేయర్స్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. టెస్టుల నుంచి తప్పించాలని మాజీలతో పాటు పలువురు అభిమానులు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రోహిత్ నాయకత్వంపై నమ్మకంతో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు అతన్నే కెప్టెన్‌గా నియమించాలని బీసీసీఐ భావిస్తున్నది. ఐపీఎల్ ముగింపు వరకు ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించనున్నది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు చాలా సమయం ఉన్నది. ఐపీఎల్ సుదీర్ఘంగా జరుగనుండడంతో అప్పటి వరకు ఎవరు అందుబాటులో ఉంటారో తేలనున్నది. అలాగే, ఫామ్ విషయంలోనూ స్పష్టత రానున్నది.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ చివరి వరకు టెస్టులకు జట్టులను ప్రకటించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు రెండు నాలుగు రోజుల మ్యాచులు జరుగనున్నాయి. భారత-ఏ జట్టుతో జరిగే ఈ మ్యాచుల్లో.. కొందరు సీనియర్ ప్లేయర్లను ఎంపిక చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐదు టెస్టుల కోసం టీమిండియా 45 రోజులు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. మే 30న కాంటెర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లో తొలి నాలుగు రోజుల మ్యాచ్, జూన్ 6న నార్తాంప్టన్‌లో రెండో మ్యాచ్ జరుగుతుంది. జూన్ 20 నుంచి 24 వరకు హెడింగ్లీలో తొలి టెస్ట్ మొదలవుతుంది. చివరిదైన టెస్టు జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు జరుగనున్నది.

## గంభీర్‌కు షాక్...
## టీమిండియా సహాయ సిబ్బందిపై వేటు..!



స్పోర్ట్స్ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ముగియగానే ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది టీమిండియా. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ బోరు కీలక నిర్ణయం తీసుకోనుంది. టీమిండియా సహాయక సిబ్బందిని కుదించాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ కుమార్‌లను తొలగించేందుకు మొగ్గు చూపుతోందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారత జట్టుకు హెడ్‌కోచ్ గౌతం గంభీర్.. అతడికి సహాయకంగా అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ నైపుణ్యాలు పెంపొందించేందుకు టి. దిలీప్ కుమార్.. బౌలింగ్ కోచ్‌గా మొర్నీ మోర్కెల్ సేవలందిస్తున్నారు. అయితే.. టీమిండియాకు కోచింగ్ సిబ్బందిలో ఇంతమంది అవసరం లేదని బీసీసీఐ భావిస్తోంది. దాంతో, ఒకరిద్దరిని తప్పించేందుకు సన్నాహకాలు చేస్తుంది. ఇదే విషయమై చర్చించేందుకు కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సమావేశం కానున్నారు. ఈ మీటింగ్ అనంతరం సిబ్బంది కోతపై నిర్ణయం వెలువడనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

ముగ్గురు ఉన్నా ఓటమి

నిరుడు టీ20 వరల్డ్ విజయానంతరం గౌతం గంభీర్ భారత జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. బీసీసీఐ వారించినా వినకుండా తన సొంత టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు గౌతీ. తనతో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు పనిచేసిన అభిషేన్ నాయర్, రియాన్ టెన్ దస్చేట్‌లను సహాయక కోచ్‌లుగా తీసుకున్నాడు. వీళ్ల జీతభత్యాలకు భారీగానే ఖర్చు చేయాల్సి వస్తోంది.

గౌతీ టీమ్‌లో ముగ్గురు అనుభవజ్ఞులు ఉన్నాసరే రోహిత్ సేన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా చేతిలో టెస్టు సిరీస్ కోల్పోయింది. అందుకే.. జంబో కోచింగ్ స్టాఫ్‌ను కుదించేందుకు బీసీసీఐ పావులు కదుపుతోంది. అదే జరిగితే గంభీర్‌కు పెద్ద షాక్ తగిలినట్టే. ఐపీఎల్ 18వ సీజన్ అనంతరం భారత జట్టు ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20న ఇరుజట్ల మధ్య మొదటి టెస్టు జరుగనుంది.

# ప్రతిఒక్కరూ రాజమౌళిని కాపీ కొట్టాలనుకుంటారు: దర్శకుడి వ్యాఖ్యలు



మూవీ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) :విషయం ఏదైనా నిర్మొహమాటంగా తన మనసులోని అభిప్రాయాన్ని బయటపెట్టేస్తుంటారు దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ . తాను బాలీవుడ్‌ను వీడుతున్నట్లు ఇటీవల ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేసిన ఆయన తాజాగా ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో ఉన్న పరిస్థితులను ఉద్దేశించి మాట్లాడారు. పాన్ ఇండియా అనేది కొత్త విషయం ఏమీ కాదన్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఎంతోకాలం నుంచి ఇలాంటి చిత్రాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

“విద్యార్థులకు అవకాశాలు కల్పించండి. వాళ్లని సినిమాలు చూడనివ్వండి. పుస్తకాలు చదవనివ్వండి. ఆవిధంగా తమని తాము మలుచుకోనివ్వండి. ఎందుకంటే ప్రతిఒక్కరికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఉదాహరణకు చెప్పాలంటే.. మనకు ఒక రాజమౌళి ఉన్నారు. ఆయన్ని చూసి సుమారు 10 మంది డూప్లికేట్ రాజమౌళిలు పుట్టుకొచ్చారు. ఆయన్ని కాపీ కొట్టాలనే వీరంతా ప్రయత్నిస్తుంటారు. కానీ, ఆయన ఐడియాలు మాత్రమే ఒరిజినల్. అదేవిధంగా ‘కేజీయఫ్’ వచ్చింది. సక్సెస్ అయింది. దానినే ఒక ట్రెండ్‌గా తీసుకొని అందరూ అలాంటి సినిమాలే చేస్తున్నారు” “మనం పాన్ ఇండియా సినిమాలు ఎప్పుడు చేయలేదు చెప్పండి..! ‘ప్రతిబంధ్’, ‘శివ’.. ఇలా చెబుతూ వెళ్తే భారతీయ చిత్ర పరిశ్రమలో ఎన్నోఏళ్ల నుంచి పాన్ ఇండియా చిత్రాలు వస్తున్నాయి. కాబట్టి అదేం కొత్త కాదు. నా చిన్నతనంలోనే పాన్ ఇండియా సినిమాలు చూశా. ఇప్పుడున్న రోజుల్లో పాన్ ఇండియా పేరు చెప్పి కొంతమంది సరైన చిత్రాలు తెరకెక్కించడం లేదు. ఒకేతరహా కథలను అందిస్తున్నారు” అని ఆయన వ్యాఖ్యానించారు. బాలీవుడ్‌లో దర్శకుడిగా పేరుపొందిన అనురాగ్.. ప్రస్తుతం దక్షిణాదిలో నటుడిగా రాణిస్తున్నారు. గతేడాది విడుదలైన ‘మహారాజ’లో ఆయన నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ‘దకాయిట్’ కోసం వర్క్ చేస్తున్నారు.

---

## ఓటీటీలోకి షాహిద్ కపూర్ ‘దేవా’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




మూవీ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : బాలీవుడ్ నటుడు , పూజాహెగ్డే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘దేవా’ . బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రాగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆంద్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం మార్చి 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది. ఏసీపీ దేవ్ (షాహిద్ కపూర్) నిజాయతీ పరుడైన ఒక పోలీస్ అధికారి. డ్యూటీ మైండెండ్‌గా ఉంటూ తనదైన యాటిట్యూడ్‌తో కనిపిస్తాడు. అయితే ఓ కేసు మిస్టరీని ఛేధించే క్రమంలో అతడికి యాక్సిడెంట్ జరుగుతుంది. ఆ యాక్సిడెంట్‌లో గతం మరిచిపోతాడు. దీంతో ఒక కీలకమైన కేసు మధ్యలోనే ఆగిపోతుంది. అయితే ముంబైలో కీలకంగా మారిన కేసు ఏమిటి? దేవ్ గతం మరిచిపోవడంతో కేసు విచారణలో ఏం జరిగింది? జర్నలిస్టు దివ్య సతాయే (పూజా హెగ్డే)కు దేవ్ ఉన్న సంబంధం ఏమిటి? దేవ్ గతం మరిచిపోవడంతో దివ్య ఏం చేసింది? గతం మరిచిపోవడానికి ముందు.. ఆ తర్వాత దేవ్ జీవితం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే దేవ్ సినిమా కథ.

## ఆ విషయం నన్ను కదిలించింది జపాన్ అభిమానిపై ఎన్టీఆర్ పోస్టు



మూవీ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : జపాన్ పర్యటనపై ప్రముఖ నటుడు ఎన్టీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. ఓ అభిమాని తెలుగు నేర్చుకోవడంపై ప్రత్యేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.“నేనెప్పుడు సందర్శించినా జపాన్ నాకు మంచి జ్ఞాపకాలు అందిస్తుంటుంది. కానీ, ఈసారి భిన్నంగా అనిపించింది. ‘ఆర్ఆర్ఆర్’ చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని ఓ జపనీస్ అభిమాని చెప్పడం నన్ను కదిలించింది. భాషలు, సినీ అభిమానిగా.. విభిన్న సంస్కృతులతోపాటు భాష నేర్చుకునేందుకు సినిమా దోహదపడుతున్నందుకు సంతోషిస్తున్నా. భారతీయ సినిమా ప్రపంచస్థాయిలో అభిమానుల్ని సొంతం చేసుకుంటుందనేందుకు ఇది మరో కారణం” అని పేర్కొన్నారు. తాను షేర్ చేసిన వీడియోలో.. అభిమానులకు ఆటోగ్రాఫ్ ఇస్తూ కనిపించారు.

జపాన్‌లో ‘దేవర’ ఈ నెల 28న విడుదల కానున్న నేపథ్యంలో ఎన్టీఆర్ మరోసారి అక్కడకు వెళ్లారు. ప్రమోషన్స్‌లో భాగంగా పలువురు అభిమానులను కలిశారు. ఇటీవల.. ఓ అభిమానితో కలిసి ఆ చిత్రంలోని ‘ఆయుధ పూజ’ పాటకు ఎన్టీఆర్ డ్యాన్స్ చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్టీఆర్‌తోపాటు దర్శకుడు కొరటాల శివ కూడా వెళ్లారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కిన ‘దేవర’ గతేడాది విడుదలై, విజయం అందుకుంది. ‘దేవర 2’ తెరకెక్కించనున్నట్టు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి.



## అలియా భట్‌కు నేషనల్ అవార్డు.. అసూయపడ్డాను: సారా అలీఖాన్

మూవీ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్‌కు నేషనల్ అవార్డు వచ్చినప్పుడు తనకు అసూయ కలిగిందన్నారు నటి సారా అలీఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె అలియా జీవితం ప్రస్తుతం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

“అలియా ఎంతో ఆనందంగా ఉంది. సినిమాల విషయంలోనే కాదు.. వ్యక్తిగతంగానూ ఆమె సంతోషంగా జీవిస్తున్నారు. ఈ స్థాయికి రావడం కోసం ఆమె ఎంతో కష్టపడింది. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. కానీ.. ఆమెకు జాతీయఅవార్డు వచ్చినప్పుడు ఒక నటిగా నేను అసూయ పడ్డాను. అలాంటి సినిమాలో నాకు అవకాశం ఎందుకు రాలేదనిపించింది. ఎదుటివారిని చూసి అసూయపడడం సహజం. దాని వెనక ఎంత కష్టం ఉంటుందో ఎవరికీ అర్థం కాదు. ఆ కష్టాన్ని ఎవరూ చూడరు. అవార్డును మాత్రమే చూస్తారు. నేనూ అలానే భావించాను” అని సారా అలీఖాన్ చెప్పారు. ఇక ‘గంగూబాయి కాఠియావాడి’లో వేశ్య పాత్రకు గాను అలియా భట్‌కు నేషనల్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అలియా ‘లవ్ అండ్ వార్’లో నటిస్తోంది. రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఇందులో సందడి చేయనుంది.



## ఆ విషయం రజనీకాంత్ నుంచి నేర్చుకున్నా: శ్రుతి హాసన్

మూవీ న్యూస్,27 మార్చి (క్రాంతిన్యూస్ ) : సినీప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో రజనీకాంత్ ‘కూలీ’ ఒకటి. ఈ సినిమాలో నటి శ్రుతిహాసన్ కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రజనీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి శ్రుతి మాట్లాడారు. ‘కూలీ’ లాంటి భారీ బడ్జెట్ సినిమాతో పాటు తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రల్లో చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని శ్రుతి తెలిపారు.

“రజనీకాంత్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. అంతపెద్ద స్టార్‌గా ఎలా ఎదిగారో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు అర్థమైంది. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, పాత్ర కోసం కష్టపడేతత్వం ఇలా ఎన్నో విషయాల్లో ఆయన్ని చూసి స్ఫూర్తిపొందాను. వినయంగా ఉంటారు. సెట్‌లో ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా పని చేస్తారు. ఆయన సెట్‌లో ఉంటే పాజిటివ్‌గా అనిపిస్తుంది. ఒక వ్యక్తిగానూ ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ముఖ్యంగా ఇతరులతో ఎలా వ్యవహరించాలో రజనీకాంత్‌ని చూసి తెలుసుకున్నా. ‘కూలీ’లో నా పాత్ర చాలా సింపుల్‌గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అవుతుంది. లోకేశ్ దర్శకత్వంలో వర్క్ చేయడం నా కల. అందుకే ఆయన ఈ సినిమా గురించి చెప్పగానే అంగీకరించాను. ఇలాంటి సినిమాల్లో విభిన్నమైన పాత్రలు ఉంటాయి వాటిని తెరపై చూపించడం నిజంగా సవాలే. లోకేశ్ వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని దీన్ని తెరకెక్కించారు” అని శ్రుతిహాసన్ తెలిపారు.

రజనీకాంత్ - డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రమే ‘కూలీ’. ఇటీవలే దీని చిత్రీకరణ పూర్తయింది. ఈ సినిమాలో నాగార్జున , ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. పూజాహెగ్డే ప్రత్యేక గీతంతో సందడి చేయనున్నారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com